దయ్యంపట్టిన మనిషి

C. Bhavana Rao.
PITHAPURAM.

టాలుస్టాయి

రాంషా

★

కళాకేళీ ప్రచురణలు
శామల్‌కోట

The Kalakeli Publications are an unique achievement both in quality and quantity. Their purpose is to give expression, in a convenient form and at a moderate price, to the remarkable developments which have recently occured in Literature and its allied sciences. They also put into your home the greatest book treasures of the past, that you always wanted to read, that speak to the modern mind and that belong in the library of every cultured person.

At least now enlist your address in our mailing list.

OUR PUBLICATIONS

KAMESWARI KATHA	RAMSHA
VIGRAHAM	CHINNA
VAJRAYUDHAM	SOMASUNDAR
TWAMEWAHAM	ARUDRA
SIDHILALAYAM	CHINNA
BANISALA DESAM	SOMASUNDAR
ANAMAKULU	JOGIRAJU
KULLU SARUKU	CHINNA
APPAGINTA	ERANKI
LUXIMPATI GARI AMMAILU	RAMSHA
SANJA DEEPAM	POO BHA
MANASTATWALU	RAMSHA
THAYYAM PATTINA MANISHE	RAMSHA
KALALU KATHALU	RAMSHA
MANDI MANISHE	SOMASUNDAR
RAKTAKSHI	SOMASUNDAR
KALAM JADALU	SOMASUNDAR

to be continued.....

THAYYAM PATTINA MANISHE — **ONE RUPEE** — **KALAKELI SAMALKOT**

TITTLE PAGE PRINTED AT AVANTI PRESS, RJY.

టాలుస్టాయి

దయ్యం పట్టిన మనిషి

రాంషా

టాలుస్టాయి వ్రాసిన 'ది డెవిల్' కి
సాధికార అనువాదం

శామల్‌కోట
[illegible] ప్రచురణలు.

ఆంధ్రపత్రిక నుండి
పునర్ముద్రితము
1951

వెయ్యి ప్రతులు

జ్యోతి ప్రెస్
తెనాలి.

ఈ పుస్తకాన్ని గురించి:

" నువ్వెప్పుడూ నాలోని మంచినే వ్రాస్తావు. అది బొత్తిగా మంచిపనికాదు నాలోని చెడ్డని కూడా చెప్పాలి. నాచిన్న తనంలో చాలా దుర్మార్గంగా నడిచాను నేటికీ బాధించేవి ముఖ్యంగా ఆ నాటి రెండు సంఘటన లున్నాయి. ఫరవాలేదు ఇవి కూడా రాయి. అందులో ఒకటి: నాపెళ్ళి కాకముందు మా ఊరి పల్లెపడు చుతో సంబంధం—అదే దయ్యంపట్టిన మనిషిలోని కధ. ఇంకొకటి బాగా చిన్న తనంలో మా ఇంటి దాసీ కుర్రదాని కధ. అది మా పిన్నిగారింట్లో ఉండేది కన్యకూడా. దాన్ని నేను చెరిచాను. అందువల్ల దాని నౌకరీ ఊడిపోవటం, దాని జీవితం నాశనం కావటం జరిగింది. "

ఇవి టాలుస్టాయి తన ఆత్మకధ వ్రాస్తున్నవానితో, గుండెల్ని నమిలే పాత జ్ఞాపకాల ఆవేదనలలో అన్నమాటలు.

1857 లో టాలుస్టాయి ఒకసారి ఐరోపా పర్యటించి వచ్చాడు. ఆ వచ్చిన అనతికాలంలోనే 'అక్సిన్యా' అనే పల్లెపడుచుతో సంబంధం ఏర్పడింది. అదే అతని నరాల్ని గట్టిగా పట్టుకొంది. అతని జీవితంలో ఎక్కువ కాలానికి అదొక తీరని సమస్య అయిపోయింది. అదే ఈ 'దయ్యంపట్టిన మనిషి'కి జీవం.

అతని డైరీ అంటుంది: 'ఈ వాళ ట్రినిటీ పండుగ. అడివి చెర్రీ పువ్వులు అశ్రులు బాస్తున్నాయి. వాసిలీ కంఠం అరుస్తోంది. అ—ని ఓరకంటితో చూశాను: చాలా అందంగా ఉంది. ఇంతకాలం వృధాగా గడిపివేశాను; దురదృష్టవంతుణ్ణి ఈ వేళ అడివిలో. వెధవని; వట్టి పశువుని. కంచులాంటి ఆమె వంటి రంగు. ఆమె కళ్ళు....నా జీవితంలో ఇంత ఇదిగా ప్రేమించలేదేమో! ఇంకో ఆలోచనే లేదు. గుండెలు పీకుతున్నాయి. రేపు నాబలం కొద్దీ.

ఒక నెల తరవాత: 'ఆమె విషయం ఇప్పటికే నా ముఖం మొత్తింది.

ఒక సంవత్సరం తరవాత: 'అ—ని చాలా అసహ్యించుకుంటున్నాను కాని ఆమె భుజాలు.

ఆ తర్వాత ఇంకో ఆరు నెలలకి: 'ఇంకా అ—ని చూస్తూనే ఉన్నాను.

ఇంకో అర్ధసంవత్సరం గడిచాక: 'నేను దాన్ని చూడటమే లేదు; కాని నిన్న....ఆమె నాకు ఎంత సన్నిహిత మయిందో తలచుకుంటేనే భయంగా ఉంది.

ఆ మరునాడు: 'ఆమె ఎక్కడా కనబడలేదు—ఆమెకోసం వెదికాను. ఇది ఒక దుప్పి పడే బాధకాదు; ఒక భర్త తన భార్యకోసం పడే ఆవేదన. ఇది వరకటి సంతృప్తిని నిలుపుకోవాలనే నా ప్రయత్నం; కాని, లాభంలేదు. ప్రశాంతి కోసం నేను బాధపడ్డకొద్దీ నాలో అశాంతి జ్వాలలు.'

1862 లో అనుకోకుండానే, అంతవరకూ సోన్యాని పెళ్ళాడతానని చటుక్కున ఆమె చెల్లెలు లీజాను పెళ్ళాడాడు. ముప్ఫయివాలుగేళ్ళ టాలుస్టాయి; పద్దెనిమిదేళ్ళ లీజా. అదే 'సంసారసుఖం' కథ.

అనతికాలానికే ఆ కలలు కరిగి ఆ ఆశలు చెరిగిపోయాయి. అది వేరేకథ.

1870 వచ్చింది. అప్పటి టాలుస్టాయిని గురించి, వాళ్ళింటి ప్రవేటు మాస్టారు వ్రాస్తున్నాడు:

'ఒకసారి టాలుస్టాయి చాలా కంగారుగా నాదగ్గరికి పరుగెత్తుకొచ్చాడు. నా సహాయం కావాలన్నాడు. అతను దేనికో ఆందోళన పడుతున్నాడని గ్రహించి, నేనేమి చేయగలనా అని ఆశ్చర్యపోయాను. 'నన్ను రక్షించాలి. నేను పతనం పొందుతున్నాను.' ఏదో పిచ్చెత్తినట్టనిపించి భయపడ్డాను.

'ఆదేమిటో చెప్పండి?' అన్నాను.

'నాలో రగుల్కొనే ఉద్రేకాన్ని భరించలేక పోతున్నాను. నేను లొంగిపోతానేమో! నాకు భయంగా ఉంది. నాకు నీ సాయం కావాలి."

'నేనూ అలాంటివాణ్ణే. నేనేం చేయగలను?'

'చెయ్యగలవ్ కాదనకు.'

'ఏం చెయ్యమంటారో చెప్పండి??

'నేను బయటకు వెళ్ళినప్పుడల్లా నాతో కూడారా. మనిద్దరం కలసి కబుర్లు చెప్పుకొంటూ పోతే అసలు ఆ ఆలోచనేరాదు.'

మేము షికారు వెళ్ళాం. ప్రతిరోజూ తాను షికారు వెళ్ళినప్పుడు డొన్నాని ఎలా కలుసుకొంటూండేవాడో ఆ కథంతా చెప్పేవాడు. (ఆమె భర్త సైన్యంలో ఉన్నాడు; వయస్సు ఇరవై రెండో, ఇరవై మూడో ఉంటుంది. అంత అందకత్తె కాకపోయినా 'నెత్తురూ పాలూ రంగరించినట్టు'ంటుంది—పొడుగ్గా, ఆరోగ్యంగా, పట్టెడు జబ్బా—తీరైన శరీరం.) మొదట్లో ఆవిణ్ణి చూడటమే ఒక సరదాగా

ఉండేది. ఆ తరవాత ఆవిడ వెంటబడి ఈలవేయటం ఒక సరదా. చివరకి సంకేత స్థలాన్ని ఏర్పాటు చేసుకోవటంతో ముగిసింది. [ఆ సంకేతస్థలం కూడా దొడ్లో తోటలో మారుమూల. అక్కడికి వెళ్ళాలంటే పడమటింటి గది కిటికీల ముందు నుంచి వెళ్లాలి. ఆ గదిలో పిల్లలు చదువుకొంటూంటారు.] ఆ కిటికీలదాటి, ఆ సంకేతస్థలానికి వెళ్ళటం ఒక బ్రహ్మప్రయత్నంగా ఉండేది. ఆత్మకీ ఇంద్రియోద్రేకానికి విపరీతమైన సంఘర్షణ. తీరా సమయానికి, అతని కొడుకు ఇల్యా కిటికీలోంచి చూసి, ఆవేళ గ్రీకుపాఠం చెపుతానని తండ్రి చెప్పిన సంగతి జ్ఞాపకం చేసి ఆపుచేసేవాడు. ఆ క్షణం అతని ఆందోళనకే ఆవృత్తి. చటుక్కున మేల్కొని, సంకేత ప్రయాణాన్ని కట్టిపెట్టి, ధన్యుడైనట్టు సంతోషించేవాడు. అయితే అంతటితో ఆఖరవలేదు. అతనిలో ఇంద్రియోద్రేకం విజృంభించి బాధించసాగేది. భక్తిశ్లోకాలు పఠించేవాడు; లాభంలేదు. తను వఠ్ఠి మూర్ఖుణ్ణని నిందించుకొనేవాడు. తన శక్తిహీనతకు అసహ్యించుకొనేవాడు. ఎప్పుడో, ఏ క్షణమో లొంగిపోతాననే భయం. అందుకే ఎవరితోనన్నా; తను పడుతూన్న దుర్భరావస్థనీ, తన నిస్సహాయతనీ కొంత చెప్పుకొంటే గుండె తేలికౌతుందనే ఆశ. అందుకే నాతో వచ్చి తన దుఃఖాన్నంతా చెప్పుకొని—తద్వారా దాన్ని తానే అసహ్యించుకోవాలని. ఒంటరిగా బైటకెక్కడికీ పోకుండా, ఇంకొకడితో వెడితే, ఆ ఉద్రేకం ఉపశమిస్తుందనీ, అధోరణి అడుగున పడిపోతుందనీ ఆశ. పైగా దాన్నాని ఆ ఊరినుంచి తరిమివేశాడు.'

టాలుస్టాయికి అక్సీన్యాతో సంబంధం కలిగిన పన్నెండేళ్ల తరువాత కథ ఇది. 'దయ్యం పట్టిన మనిషి' ఇంతకి పంతొమ్మిదేళ్ళముందే రాయబడింది. అయినా దీనికీ దానికీ ఒక అవినాభావ సంబంధం.

టాలుస్టాయివి ఎంత జారేకాళ్ళయినా "ప్రజలు నా శీలానికి నన్ను ప్రస్తుతించేవారు. నా కాలంవాళ్ళుకూడా నన్ను తమతో పోల్చుకొని చాలా నీతిపరుణ్ణని భావించేవారు; భావిస్తున్నారు కూడా."

ఏమైనా టాలుస్టాయి ఇతరులంటే ఆత్మనిగ్రహానికి తీసిపోడు; కాని, అతను నిగ్రహించుకోవలసింది ఇంకా ఎక్కువే వుంది.

ఈ 'దయ్యంపట్టిన మనిషి' అతని జీవితాన్ని ఆజన్మాంతమూ పట్టుకొని పీడించిన దయ్యంకథ.

ఇది ఇంచుమించు టాలుస్టాయి ఆత్మకథే కనుక—చప్పున ప్రచురింప బడటానికి వీలిచ్చింది కాదు. ఈ గాథ అతని భార్యకు దుఃఖకారణం కనుక అతను 20 నవంబరు 1910 లో పరమపదించినా కూడా 1940 దాకా ప్రచురణకాలేదు. అంటే వ్రాసిన ఏభై ఒక్క సంవత్సరాలకు గాని [రచన : 1889] తొలిసారి అచ్చు కాలేదన్నమాట. ఈ సారి ఈ కథ చదవటమే మంచిది.

— రాం షా.